ముత్యాలు పగడాలు

# ఆ రోజు రాత్రి

నిర్వహణ: చావా శివకోటి

## శంకరమంచి పార్థసారధి

చక్కటి కథలు — ఈయన కలం నుంచి వచ్చినయ్. ఆశక్తిగా చదివారు కూడా. కొన్ని కథలు — మనకు బాధ పెడతాయి— కొన్ని కథలు — ఉత్సాహానిస్తాయి. కొన్ని కథలు — కడుపునొప్పి వచ్చేలా కవ్విస్తయ్. కొన్ని కథలు — మంచి ప్రారంభంతో నడచి ఆకట్టుకుంటాయ్ .

కొన్ని కథలకు కొస మెరుపే ఊపిరిగా ఊపిరిస్తుంది.

నాల్గు కాలాలపాటు మనస్సును వదలక అలా వ్రాయగల్గిన వారిలోని వాడు ఈ పార్ధసారధి. కథా కథనాన శిల్పం అంతగా ఉన్నట్టు అనిపించదు. కానీ ఎదురుగా వస్తున్న వ్యక్తి ఆశ విషయం అతడిని 'వెళ్ళొస్తా'నని చెప్పి శెలవు తీసుకున్నంత సహజంగా వుంటుంది కథ.

ఈ కథలోకెళ్ళండి. చాలు — మంచి కథ చదివామన్న అభిరుచి మిమ్మల్ని అంత త్వరగా వదలదు.

---

### ఆ రోజు రాత్రి... అతడు అసహనంగా వున్నాడు.

అసౌకర్యంగా వున్నట్టు ఏం చెయ్యాలో తోచని వాడిలా దిక్కులు చూస్తున్నాడు. వుండి వుండి పచార్లు చేస్తున్నాడు. చటుక్కున సోఫాలో కూర్చోబోతున్నాడు. వెంటనే మళ్లీ లేచి పచార్లు...

అతడు సోఫాలో కూర్చుని భార్య రాసిన ఉత్తరాన్ని చేతిల్కి తీసుకుని మరోసారి దీక్షగా చదివాడు.

"మా నాన్నగారి ఆరోగ్యం కుదుటపడకపోనటం వల్ల ఇంకా ఆస్పత్రిలోనే వున్నారు. అమ్మ కూడా దిగులు వల్ల నలతగా వుంది. అందువల్ల మరొక వారం రోజులు వుండమని బ్రతిమాలారు. కాదనలేక పోయాను. అందువల్ల ముప్పై తారీఖున బయల్దేరి వస్తాను. కోప్పడకండి. బాబిగాడి అల్లరి... అతడా ఉత్తరాన్ని పూర్తిగా చదవకుండానే విసురుగా టీపాయి పైకి విసిరాడు. మళ్లీ లేచి కోపంగా పచార్లు చెయ్యటం మొదలెట్టాడు. "ఛ! ఛ! ఎప్పుడూ ఇంతే. చెప్పిన సమయానికి వచ్చే అలవాటే లేదు" అని తనలో తాను గొణుక్కున్నాడు.

భార్య పుట్టింటికెళ్ళిన గత ఇరవై రోజులుగా ప్రతిరోజు, ప్రతిగంట, నిమిషం, ఆమె రాకకోసం ఎదురుచూసి తీరా వస్తానన్న రోజుకి భార్య రాకపోగా, మరో పది రోజుల వరకు రాదన్న కఠిన సత్యంతో రాజీపడలేక, మధనపడి బాధపడుతున్నాడు. అతడలా బాధపడటానికెన్నో కారణాలున్నా ముఖ్యమైనవి రెండు. ఒకటి అతడికి భార్యంటే అవ్యాజమైన ప్రేమ. ఆమెకి దూరంగా గడిపే కాలం జన్మజన్మలపాపాల్ని అనుభవిస్తున్నట్టుగా కఠిన శిక్షలా వుంటుంది. ఉదయం తనని నవ్వుతూ సాగనంపి తిరిగి సాయంత్రం తనని అదే చిరునవ్వు ఆప్యాయతలతో ఆహ్వానించే ఆమె తనకి ఏ సమయానికి ఏం కావాలో అన్నీ అమర్చి సపర్యలు చేసే ఆమె లేకపోవడం పెద్ద లోటుగా ఆమె లేని ఇల్లు ఇంకా విగ్రహ ప్రతిష్ట జరుగని దేవాలయంలా వెల్తిగా, బోసిగా అన్పిస్తుంది.

ఇక రెండవది భార్య చెప్పిన సమయానికి రాలేదని, తద్వారా తన మాటకి విలువనివ్వలేదన్న సహజమైన పురుషాహంకారం, తనెంతో ప్రేమగా, ఆత్రుతగా ఆమె కోసం ఎదురు చూస్తుండగా ఆమెక్కడ తనకేం పట్టనట్లుగా హాయిగా ఉండిపోయినందుకు దుగ్ధ. ఆమెపట్ల తను ప్రదర్శించిన ప్రేమ, అనుభవించిన విరహం ఆమె గుర్తించనందుకు వ్యథ. అతడు లేచి కిటికీ వద్ద నిలబడి సిగరెట్టు వెలిగించాడు.

అతడు ఆరడుగుల మనిషి. వేసుకున్న గ్లాస్కో లాల్చీలోంచి బలమైన మెలిదిరిగిన కండలు ఇనుప గుళ్ళలా కన్పిస్తున్నాయ్ . చెదిరిన కొద్దీ జుట్టు మొహం మీద పడి అందంగా కన్పిస్తోంది. పొడవైన బలమైన వేతులు మాటిమాటికి జుట్టును వెనక్కి తోస్తున్నాయ్ . బాదం చెట్టు పైనుంచి వస్తున్న గాలి వెచ్చగా అతడి కోపాన్ని రెచ్చగొడుతున్నట్లుగా వుంది.

అతడు బయటకు చ. స్తూ సిగరెట్టు పీలుస్తున్నాడు.

ఎదురింటి వాకిట్లో నిల్చున్న బేంక్ ఆఫీసరు గారి పెళ్ళాం, పక్కింటి గుమాస్తా పెళ్ళాంతో ఏదో విషయం గూర్చి చాలా దీర్ఘంగా కోపంగా చేతులు తిప్పుతూ చెబుతోంది. ఆ గుమాస్తా భార్య కడుభక్తి ప్రపత్తులతో ఆమె నోటి వంక, వుండి వుండి మెరుస్తున్న రెండు జతల బంగారు గాజుల వంక భక్తిగా, భయంగా చూస్తోంది. ఆఫీసరుగారి భార్య చేతులు తిప్పుతున్నప్పుడు పైటలోంచి బంగారు పళ్ళెంలా పచ్చటి కడుపు, బలమైన బిగువైన జాకెట్టు అతడి దృష్టినాకర్షించినాయ్. ఒక్క క్షణం అటువైపు తదేకంగా చూసి సభ్యతకాదని తల తిప్పుకుని గది మధ్యకొచ్చాడు.

అసలు తనలో పుట్టిన ఈ అశాంతికీ, కోపానికీ కారణం ఏమిటి? కేవలం భార్య రాలేదనేనా? ఆమె పైనిగల తన ప్రేమ గుండెని మండిస్తోందా? తన శరీరానికి సంబంధించిన కారణమా? ఈ ప్రేమకీ శరీరపు వాంఛకీ సంబంధం వుందా? ఈ రెండు పదాలు పరస్పరాశ్రయాలా? ఒకటి పవిత్రమైనది, వేరొకటి తుచ్ఛమైనది గదా? ఈ రెండింటికి ఎలా సంబంధం ఉంటుంది? ఒకవేళ శరీరాన్ని తృప్తిపరిస్తే...

కొద్దిసేపటి క్రితం పుచ్చుకున్న రెండు పెగ్గుల మిలటరీ విస్కీ నరాల్లోకెక్కి రక్తాన్ని వెచ్చపెడుతోంది. వళ్ళంతా బరువుగా, భారంగా వుంది. కళ్ళు మంటలు గాను, తల దిమ్ముగాను అన్పించింది. అతడు మళ్లీ సోఫాలో కూర్చున్నాడు. అతడిలో ఏదో సంఘర్షణ. మనస్సుకీ, శరీరానికి మంచికీ చెడుకీ, పాపానికీ పవిత్రతకీ సంఘర్షణ అంతర్గతంగా జరుగుతోంది. అలా కొద్ది క్షణాల మధన తర్వాత అతడికో విషయం విశదమైంది. తనలోని అశాంతికి, కోపానికి, అసహనానికి కారణం, శరీరపరమైంది. తనింత సేపు దానికి ప్రేమనే పేరు పెట్టుకుని ఆత్మవంచన చేసుకో చూసేడు. అంత


మాత్రం చేత భార్యంటే ప్రేమ లేదని కాదు. ఇప్పటికిప్పుడు ఈ క్షణాన తనకి కావలసింది ప్రేమకాదు—అవునాని తనని తానే ప్రశ్నించుకున్నాడు.

అవునన్నది నారల్లో వున్న మిలటరీ విస్కీ.

అంతే! ఇంకెంత మాత్రం ఆలస్యం చెయ్యాటం ఇష్టంలేక అతడు చటుక్కున లేచి పక్క గదిలోకెళ్ళి చకచకా బట్టలు మార్చుకున్నాడు.

కొన్ని క్షణాల క్రితం కన్నా ఇపుడతనికి హాయిగా, ఆహ్లాదంగా వుంది. సన్నగా ఈల వేసుకుంటూ, బయటికొచ్చి ఇంటికి తాళం వేసి స్కూటర్ని బయటకు నడిపించేడు.

స్కూటరు మెయిన్ రోడ్డు మీద మెల్లిగా



పోతోంది. గాలి వెచ్చగా రివ్వున వీస్తోంది. అతడి కళ్ళు ఎవరికోసమో వెదుకుతున్నట్టు రోడ్లనీ, జవాళ్ళీ కలియచూస్తున్నాయ్ . అలా చూస్తూ వెదుతున్న అతడికి శ్రమ దాదాపు ఇరవై నిముషాలకి కాని ఫలించలేదు.

ఆమె సినిమాహాలు కెదురుగా వున్న బస్సు స్టాపులో నిల్చోనుంది. ఒక్క పక్కగా వొదిగి చీకట్లో నిల్చోనుంది. జుట్టుని చుట్టగా చుట్టి పూలని అర్ధచంద్రాకారంలో ఆకర్షణీయంగా అమర్చింది. పచ్చటి చీరపై ఎర్ర పూలు. ఎర్రటి బ్లౌజు, రెచ్చగొట్టే అవయవ సౌష్టవం. ఆకర్షణీయంగా ఉన్నాయ్. అతడు ఆమెను చూడగానే తన సమస్యకి పరిష్కారం దొరికినందుకు ఆనందపడి, స్కూటర్ని కాస్త దూరంలో ఆపి. వచ్చి ఆమెకి. కాస్త దూరంగా నిల్చున్నాడు.

అతడికిట్లాంటి విషయాల్లో అనుభవం లేకపోయినప్పటికీ, ఆమె మగవాళ్ళ వంక చూస్తున్న తీరు, నిలబడ్డ వైనం, కట్టుబొట్టూ ఆమె బ్రతుకు రీతిని చాటి చెప్పుతున్నందువల్ల విషయం ఇట్టే అర్ధమైంది.

ఆమె ఓరకంట అతడు రావటం, పక్కనే నిలబడి తనవంక కొనుగోలు దారుడిలా చూడటం గమనించి చిన్నగా నవ్వింది.

అతడు మరికొద్ది క్షణాలు పరీక్షగా చూసి సంతృప్తిగా తలాడించి కాస్త దగ్గిరగా వచ్చి ఆమెని గౌరవగా పలకరించాడు. ఆమె పలికింది.

★★★★

ఆమె ఆ ఇంట్లోకి అతడితోపాటు అడుగు పెట్టి, పరీక్షగా చూస్తోంది. అది మూడు గదుల ఇల్లు. ముందు గదిలో గంధం రంగు సోఫాలు, వాటి ముందు నల్లచెక్కతో చెయ్యబడ్డ టీపాయ్, దానిపైన అందంగా అమర్చిన ఫ్లవర్ వాజ్. గోడలకి అందమైన ఆయిల్ పెయింట్స్. ఆకర్షణీయంగాను, కళాత్మంగాను ఉన్నాయ్. దుమ్ము, ధూళి లేని మొజాయిక్ నేల అద్దంలా తళతళలాడుతోంది. సోఫాలకి పక్కగా బుక్ షెల్ఫ్ రకరకాల పుస్తకాలతో నిండు కుటుంబంలా కన్నుల పండువులా వుంది.

ఆమె అలాగే నిలబడి రెప్పవాల్చకుండా అలంకరణ గమనిస్తోంది. అతడు సిగిరెట్టు ముట్టించుకుని గట్టిగా దమ్ము పట్టి, ఆమె వంక పరీక్షగా చూసేడు — చిన్న నోరు, కొనదేరిన ముక్కు, బలమైన చేతులు, నునుపైన భుజాలు, రెచ్చగొట్టే సొగసులు, అందాలు అతడి అవసరపు కళ్ళకి అద్భుతంగా కన్పించాయ్ .


కాని గదిలోనికి ఎలా ప్రవేశించిందో, అక్కడే నిలబడటం, ఆమె వదనంలోని ఆశ్చర్యాన్ని గమనించి, ''ఏమిటి అంత ఆశ్చర్యంగా చూస్తున్నావ్? '' అన్నాడతను. ఆమె పలింవక కిటికీ పక్కనించి వెదుతున్న మనీప్లాంటును గమనించసాగింది.

ఆమెలోని ఆశ్చర్యాన్ని అర్ధం చేసుకున్న వాడిలా అతడే అన్నాడు ''మా రమకి అంటే నా భార్యకి శుభ్రత ఎక్కువ. ఏం పనిచేసినా పద్ధతి ప్రకారం చేస్తుంది. ఇల్లు, వొళ్ళూ మల్లెపువ్వులాగాను మంచి గంధంలాగాను ఉంచాలనుకుంటుంది.

మళ్ళీ పెళ్లి

"ఏమండీ! ఒకవేళ నేను పోయాక మీరు మళ్లీ పెళ్ళి చేసుకోరుగా" అడిగింది తాయారు.

"ఊహు భస్తే చేసుకోను" అన్నాడు సంపత్‌రావు.



"ఒకవేళ చేనుకున్నా నా చీరలు, నగలు ఆ అమ్మాయికి ఇవ్వకూడదు."

"భలేదానివే, ఇచ్చినా సరోజ తీసుకోదు."

- సయ్యద్ హుస్సేన్, దేవరకొండ.

అఫ్‌కోర్స్ — ఉంచుతుంది కూడాను. ఉదాహరణకి ఈ పుస్తకం ఇక్కడి నించి తీసేననుకో, పని పూర్తయ్యాక మళ్లీ అక్కడే వుంచాలని శాసిస్తుంది, అలా చెయ్యకపోతే నన్నయినాసరే వాయించేస్తుంది '' ఆమె శ్రద్ధగా వినటం గమనించి అతడు మళ్ళీ సిగరెట్టు దమ్ము లాగి ''నేలపైన గాని, వస్తువులపైగాని దుమ్ము, ధూళి ఉండటానికి వీల్లేదు. ప్రతి రోజు నీట్‌గా తుడుస్తుంది. ఈ సోఫాలు కొని అయిదేళ్ళయినా కొత్తవిగా లేవూ'' అనడిగాడు.

అతడి మాటల్లో భార్యపట్ల అతడి ప్రేమ ఏదో గర్వం ధ్వనించేయ్ . ఆమె అతని మాటలు విని, అవునన్నట్లు తలాడించ, కదిలి పుస్తకాల షెల్ఫ్ వైపుగా వచ్చింది. దానిపై నున్న రాధా కృష్ణుల విగ్రహం ఆమె దృష్టినాకర్షించింది. అది లోహంతో చెయ్యబడి వెండిపూత పూయటం చేత ధగధగా మెరుస్తోంది. ఆమె ఆ విగ్రహాన్ని చేతుల్లోకి తీసుకుని పరీక్షగా చూడసాగింది.

వెనక నించి అతడు ''దాన్ని మా పెళ్ళి రోజు నాడు కొనిపించింది మా రమ. ఎలా వుంది?'' అనడిగాడు.

ఆమె ఏం మాట్లాడక ఆ విగ్రహం వంక తదేకంగా చూసి, తిరిగి దాన్ని యథాస్థానంలో వుంచి కదిలి మరో గదిలోకెళ్ళింది.

అతడూ ఆమెతో పాటుగా ఆ గదిలోనికి ప్రవేశించి వేసుకున్న ప్యాంటూ, షర్టు విడిచి లుంగీ ధరించేడు. అతడు పైన వంటిపైనున్న బనీను తీసి, టవలు భుజాన వేసుకున్నాడు.

ఆమె ఇవ్వేమీ గుర్తించినట్టుగా గది మధ్యగా నిల్చుని చుట్టూ చూస్తోంది. డబుల్ కాట్స్, వాటిపైన రబ్బరు పరుపులు ఆకర్షణీయమైన దుప్పట్లతో కప్పబడి వున్నాయ్ . తెల్లని తలగడల గలీబులపైన చిలుక, గోరింకల బొమ్మలు, ''గుడ్‌నైట్'' లాంటి పదాలు రంగు రంగుల దారాలతో ప్రతిభావంతంగా అల్లబడి వున్నాయ్. వాటిక్కాస్తదూరంగా డ్రెస్సింగ్ టేబిలు, దానికి నిలువు టెత్తు అద్దం — దానిలో మంచం పైని మనుష్యులు స్పష్టంగా కన్పించేలా అమర్చబడి వుంది.

ఆమె డ్రెస్సింగ్ టేబుల్‌పై నున్న ఫొటో ఫ్రేముని చేతులోకి తీసుకుని పరీక్షగా చూడసాగింది.

''నేను — మా రమ కలిసి ఈ మధ్యనే తీయించుకున్నాం'' అన్నాడతను.

ఆమె ఆ స్త్రీ మూర్తి వంక పరీక్షగా చూసింది. పెద్ద అందగత్తె కాకపోయినా మొగుడి ప్రక్కనుండటంవల్ల కాబోలు నిండుగా, హుందాగా వుంది. ఇంటిని గురించి, భర్త గురించి తీసుకున్నంత శ్రద్ధ తనపైన చూపించుకోపోవటం వల్ల నిరాడబంరంగాను, సింపుల్‌గాను ఉంది. కాని ఆమె కళ్ళలో ఏదో కాంతి, గర్వం కన్పిస్తున్నాయ్ .

అతడు కదిలి లోనికెళ్ళబోతూ ''కాఫీ టీ లాంటివి తాగాలనుకుంటే అన్నీ అక్కడున్నాయ్ . కలుపుకొని తాగొచ్చు. అయిదు నిముషాల్లో స్నానం చేసొస్తాను'' అంటూ దొడ్లోకి నడిచేడు. ఆమె మధ్య గదిలోంచి, వంటగదిలోకి తొంగి చూసింది. అతడు చెపుతున్నట్టుగా అన్నీ ఒక పద్ధతి ప్రకారం అమర్చబడి వున్నాయ్ .

ఆమె తృప్తిగా తలాడించి గది మలుపుకొచ్చి నిల్చుంది. ఆ ఇంటి అలంకరణని చూస్తున్నకొద్దీ ఆమెలో ఏదో పోగొట్టుకున్నట్టు లోటు— తన ఊహల్లో తనాశించ, బ్రతకలేకపోతున్న జీవితాన్ని అద్దంలో దర్శించుకున్నట్టు ఎదుటతని ఆ ఇల్లాలు నిర్మించుకున్న ఆ మమతల సామ్రాజ్యంలో ప్రవేశించిన మరమనిషినన్న భావన, పవిత్రమైన దేవాలయంలో ప్రవేశించిన పాపిలాగా.

★★★★★

పది నిముషాల తర్వాత అతను స్నానం పూర్తి చేసి లోనికొచ్చాడు. తలని శుభ్రంగా తుడుచుకుని నీటుగా దువ్వుకున్నాడు. లేచి ఆత్రంగా ముందు గదిలోకొచ్చాడు.

ఆమెక్కడ లేదు.

ఏమైంది. ఎక్కడికెళ్ళిందని అనుకుంటూ తలుపు తీసి వాకిట్లోకి చూసేడు.కాని అక్కడా లేదు. అతడికేమీ అర్థం కాక మళ్ళీ మధ్య గదిలో కెళ్ళాడు. ఏమైంది — చెప్పకుండా అంత అకస్మాత్తుగా ఎందుకలా వెళ్ళిపోయింది?

అలా ఆలోచిస్తున్న అతడి బుర్రలోకి ఏదో అనుమానం ప్రవేశించడంతో, అతడి మొహంలో భయం, తాలూకు ఛాయలు గోచరించాయ్. వెంటనే తను విడిచిన ప్యాంటులోంచి మనీపర్సు తీసి చూసుకున్నాడు. దానిలో ఉంచిన డబ్బు యధావిధిగా ఉంది.

స్నానానికి వెడుతూ డ్రెస్సింగ్ టేబులు పైన ఉంచిన ఖరీదయిన తన రిస్టువాచీ కోసం చూసేడు. అది తానెక్కడ ఉంచాడో అక్కడే ఉంది. వెంటనే బీరువా తీసి భార్య తాలూకు పట్టుచీరెలు లెక్క చూసేడు. అవీ సరిగానే ఉన్నాయ్. మరెందుకలా చెప్పకుండా మాయమైనట్లు?

ఆమె అడిగినంతా ఇస్తానన్నాడు.అయినా ఎందుకెళ్లిపోయింది? అతడికేం అర్థం కాక ముందు గదిలో కొచ్చి సోఫాలో కూర్చున్నాడు.

అపుడు చూసేడు.

తనూ, తన భార్య కలిసి తీయించుకున్న ఫోటో ఫ్రేమ్ అక్కడ టీపాయ్‌పై వుంది.

అది చూసేక అతడి కాశ్చర్యం వేసింది. అక్కడి డ్రెస్సింగ్ టేబులపై ఉండవలసినది, ఇక్కడెందుకుందనుకుంటూ దాన్ని చేతిలోకి తీసుకు చూసేడు.

అతడికి దానిపై రెండు నీటి చుక్కలు కన్పించినాయ్.

అతడా సంగతే గమనించనట్లు తన లుంగీతో ఆ ఫ్రేముని శుభ్రంగా తుడిచి మళ్లీ టీపాయ్‌పై వుంచి అక్కడున్న భార్య వ్రాసిన ఉత్తరాన్ని చేతిలోకి తీసుకుని తిరిగి చదవటం ప్రారంభించాడు.



## 'మయూరి' అభిమానులకు మనవి

'మయూరి' సచిత్రవారపత్రికను అభిమానిస్తూ ఆదరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు.

'మయూరి అభిమాని' శీర్షికకు ఫోటో (పాస్‌పోర్ట్ సైజ్)తో పాటు మీకు మయూరిలోని ఏ అంశాలు బాగా నచ్చుతాయో తెలపండి. ప్రచురిస్తాం.

కూపన్ జత చెయడం మాత్రం మరవకండి సుమా!

'మయూరి అభిమాని' శీర్షికకు

పేరు: ____________

ఊరు: ____________

## అడుక్కోవటమే లాభదాయకం!

అడుక్కోవటమే జీవనాధారంగా పెట్టుకున్న బిచ్చగాళ్ళందరికీ గౌరవప్రదమైన జీవితాన్ని ఇవ్వాలన్న తలంపుతో అమృతసర్ పోలీసులు "ప్రాజెక్ట్ బెగ్గర్" అనే పథకాన్ని ప్రారంభించి, బిచ్చగాళ్ళందరికీ కిరాణాషాపులు, రిక్షాలు వంటి సదుపాయాలు కల్పించారు. తమ కాళ్ళమీద బ్రతకమన్నారు. కష్టపడి పనిచేస్తే అంత లాభదాయకం కాదని ఆ బిచ్చగాళ్ళు గుర్తించటానికి ఎక్కువ కాలం పట్టలేదు. పోలీసులు కల్పించిన సదుపాయాల కంటే అడుక్కోవడం రెట్టింపు ఆదాయాన్ని ఇస్తోందని నిర్ధారించుకుని తమ పాత వృత్తి (అడుక్కోవటం) లోకి జారుకుంటున్నారట!

## అతి చిన్న పెద్ద తప్పు

గాంధీ... చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఎంత సంచలనాన్ని సృష్టించిందో ఎన్ని అస్కార్ అవార్డులను స్వంతం చేసుకుందో మీకు తెలియంది కాదు. కానీ ఈ చిత్రంలో ఎవరూ గుర్తించని ఓ పొరపాటు దొర్లింది. 'వైస్రాయ్ ఇర్విన్'కు నిజ జీవితంలో ఎడం చేయి లేదు. కానీ ఈ చిత్రంలో ఈ విషయాన్ని విస్మరించి 'ఇర్విన్'కు రెండు చేతులూ ఉన్నట్లు చూపించారు. ఈ పాత్రను పోషించిన జాన్‌కీల్ కట్ రెండు చేతులతో నటించాడు. ఎంత అతి చిన్న పెద్ద తప్పో చూశారా?'

ముద్దా రమణమూర్తి, అనంతపురం

లుంబినీ పార్క్

త్వరలో

త్వరలో

ప్రముఖ సెక్స్ స్పెషలిస్ట్

డా॥ జైహింద్ రెడ్డి

అందిస్తున్న

పాఠకుల

సెక్స్ సమస్యలకు

సమాధానాల శీర్షిక

త్వరలో ప్రారంభం